# సర్వావస్థల్లో దైవభీతి

మనం ఎక్కడ ఉన్నా, ఏ పరిస్థితుల్లో ఉన్నా, భూమీ మీద ప్రయాణిస్తున్నా, గగనతలంలో విహరిస్తున్నా, లేమిలో ఉన్నా, కలిమిలో ఉన్నా, యౌవన స్థితిలో ఉన్నా, ముదిమికి చేరుకుని ఉన్నా, అన్ని వేళలా అన్ని చోట్ల మనం దైవాభీష్టం ప్రకారమే నడుచుకోవాలి. ఆయనకు అప్రియమైనది, పాపకరమైన ప్రతీ పనిని మానుకోవాలి. దైవ ప్రవక్త (స) ఇలా ప్రవచించారు:

**“నీవు ఎక్కడ ఉన్నా అల్లాహ్‌కు భయపడుతూ జీవించు. చెడుకు వెనువెంటనే మంచిని చేసి దాన్ని నిర్మూలించు. ప్రజల పట్ల సద్వర్తనతో వ్యవహరించు”.**
**(తిర్మిజీ)**



